19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 25 ఏప్రిల్ 2025




## భారత్ పేరు తీస్తే వణుకు పుట్టేలా చర్యలు ఉండాలి

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 24 : పాకిస్థాన్ కు భారత్ దేశం పేరు తీస్తే వణుకు పుట్టేలా భారత్ చర్యలు ఉండాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లాలోని పహల్గంలోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాద ప్రేరేపిత సంస్థ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28మంది మృతి చెందగా, 20 మంది తీవ్రంగా గాయపడగా అట్టి సంఘటనకు నిరసిస్తూ గురువారం ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మృతుల కు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గంలోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్ర వాద ముష్కరులు జరిపిన

2లో

## నిబంధనల మేరకు మామిడి విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి



◆నిర్లక్ష్యం వహిస్తున్న మార్కెటింగ్, ఏఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

◆మామిడి మార్కెట్‌లో మౌళిక వసతులు కల్పించాలి

◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 : నిబంధనల మేరకు మామిడి విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైతులు దగాకు గురవు తున్న నిర్లక్ష్యం వహిస్తున్న మార్కెటింగ్, ఏఎంసీ అధికారులపై చర్యలు తీసు కోవాలని,మామిడి మార్కెట్ లో మౌళిక వసతులు కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2008లో చల్గల్‌లో రాజీవ్ మామిడి మార్కెట్‌ను ప్రారం భించి రైతులకు, వ్యాపారస్తులకు, కూలీ లకు ఉపాధిపరంగా తోడ్పాటు అందిస్తు న్నామని,ఈ మధ్య కాలంలో మామిడి మార్కెట్‌లో మార్కెటింగ్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు దగాకు గురవు తున్నారన్నారు. నాణ్యత ప్రమాణాలు అనే

2లో

## మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

◆ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో ముందుకు సాగాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 : మాదకద్రవ్యాల విని యోగం సమాజాన్ని హింస, అనా రోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోం దని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో భాగంగా గురువారం పొలస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించగా జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో అనుకున్నా స్థాయిలో రాణించగలుగు తామన్నారు.ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీతత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుందన్నారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిస్థాయిలో దూరంగా ఉండాలని వాటికి బానిస కావడం ద్వారా అను కోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంద న్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ (డ్రగ్స్) అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. డ్రగ్స్,మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకుగాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు. అవగాహన సమావేశం అనంతరం, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్న యువతను జాగృతం చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ను ఎస్పీ విద్యార్థులతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సైదా నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్, కళాశాల ఎన్ సీసీ లెఫ్టినెంట్ అధికారి, డీ-అడిక్ట్ ట్రైనర్ పర్లపల్లి రాజు, సీసీఎస్ సి.ఐ శ్రీనివాస్, రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి, రూరల్ ఎస్ఐ సదాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎల్లాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### సమస్య పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప

## మానసిక వేదనకు గురికాకూడదు

◆పోలీస్ సిబ్బంది, అధికారులకు వ్యక్తిగత, మానసిక, శాఖపరమైన సమస్య ఉంటే నతనకు తెలియజేయాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 : వృత్తిపరంగా అత్యధిక ఒత్తిడి ఎదుర్కొనే రంగాలలో ఒకటి పోలీస్ శాఖ. ప్రజల రక్షణలో నిత్యం విధులు నిర్వహించే పోలీసులు, నిత్యం ఒత్తిడులు, ప్రమాదాలు, సామాజిక ఒత్తిడి, కుటుంబాలకు దూరంగా గడపడం వంటి అనేక మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, దీని ప్రభావంగా డిప్రెషన్, ఆత్మహత్యా భావనలు వంటి మానసిక సమస్యలు వారికి ఎదురవుతున్నాయని వాటి నివారణ గురించి, వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ చే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్, జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రముఖ మానసిక నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ పోలీసు అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడుల పై

2లో

## భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

◆రైతులకు ఉచిత న్యాయ సేవలు

◆ఆధార్ తరహాలో భూకమతాలకు భూధార్ సంఖ్య కేటాయింపు

◆ఏటా భూ రికార్డుల ఆధునీకరణ

అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 24 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేవీఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు. నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.. పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూధార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు.

2లో

## నృసింహుని సన్నిధిలో పసుపు బోర్డ్ చైర్మన్ పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి,ఏప్రిల్ 24 :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆయనకు దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాలను దర్శించి పూజలు నిర్వహించారు. దేవస్థానం వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ స్వామివారి శేష వ.. ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొల్లారం పోచయ్య, కొమురవెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, రాపర్తి సాయికిరణ్, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు చిలకముక్కు రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహమూర్తి, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## ఎరువు, కంపోస్టు షెడ్ల పరిశీలన



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 24 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ స్థానికంగా ఉన్న ఎరువు తయారీ కేంద్రం, కంపోస్టు షెడ్, ఎనిమల్ కేర్ సెంటర్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, మార్కెట్‌ల నుంచి వచ్చే కూరగాయల తడి చెత్తను వాడి నాణ్యమైన కంపోస్ట్ ఎరువును తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎరువును రైతులు కేజీ రూ.10 చెల్లించి కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుండి బయటపడే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలి రంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని సూచించారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్‌కు తరలించి ఎరువుగా తయారుచేస్తామని, పొడి చెత్తను డీఆర్ సి సి సెంటర్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. కోరుట్ల పట్టణ ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తను వేరుచేయడంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ఆరబోసిన ధాన్యం చోరీ

**-దాదాపు 60బస్తాల వడ్లు ఎత్తుకెళ్లిన దుండగులు**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 24 :** కరీంనగర్ జిల్లా అలుగునూర్ గ్రామానికి చెందిన ముంజ రాములు అనే రైతుకి చెందిన సుమారు 60బస్తాల వరకు వడ్లను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు  అపహరించారు. రాములు రెండు రోజుల క్రితం వరి కోసి, గ్రామంలోని వెంకటేశ్వర కాలనీ సమీపాన గల ఓ ఖాళీ స్థలంలో ధాన్యం ఆరబోశాడు. గత రాత్రి దొంగలుపడి వడ్లు ఎత్తుకపోగా, సుమారు 50 వేల వరకు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కొన్ని రోజులుగా అలుగునూర్ లో ద్విచక్ర వాహనాలు సైతం చోరీకి గురయ్యాయి. వరుసగా జరుగుతున్న చోరీలతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారూ.

# భారత్ పేరు తీస్తే వణుకు పుట్టేలా చర్యలు ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, భారతదేశం వైపు కన్నెత్తి చూడటానికే బయపడే విదంగా చర్యలు ఉండాలని సూచించారు. చనిపోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని,ఇట్టి చర్యకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వనికి మేము అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.పాకిస్థాన్ పైన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలను విధించిన ఆంక్షలను తాము హర్షిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు కుంట సుధాకర్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సిపతి సత్యనారాయణ, సింహారాజు ప్రసాద్,రాందేని మోగిలి,అప్పం తిరుపతి,నేదునూరి శ్రీధర్,రాపర్తి సాయి,స్తంభం కాడి గణేష్,బొల్లారపు పోచయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు మామిడి విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

నెపంతో 5 శాతం సూట్ తీస్తూ, ఆక్షన్ అనంతరం గ్రేడింగ్ పేరుతో మార్కెట్ రేటు తగ్గిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో జరుగాల్సిన ఆక్షన్ కొందరు వ్యాపారస్తులు మాత్రమే నిర్వహించడం తో రైతులు నష్టపోతు న్నారని, మామిడి మార్కెట్ లో ప్రస్తుతం 10 శాతం మార్కెట్ ఫీజుతో పాటు, తక్ పట్టి జారీ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలనని, రైతులకు నష్టం జరగకుండా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఆక్షన్ నిర్వహించడంతో పాటు,సూట్‌ను 5 శాతానికి పరిమితం చేయాలని,అదనపు కమిషన్ తీసు కోకుండా,తక్ పట్టి జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, మామిడి మార్కెట్ యార్డులో కూలీలకు మౌళిక వసతుల కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, నందయ్య, జున్ను రాజేందర్, దుర్గయ్య, మన్సూర్, గాజుల రాజేందర్, నక్క జీవన్, నేహాల్, జగదీశ్వర్, బారీ, గుండా మధు, రఘువీర్, బోగ సందీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదు

**మొదటి పేజీ తరువాయి...**సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా, నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలో వాటిని పరిష్కరించు కునే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపు, మరియు కుటుంబ, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత, ఫైన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు.ఎస్పీ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో సమానమైనదే. ముఖ్యంగా పోలీసుల వంటి బాధ్యతా యుతమైన ఉద్యోగాల్లో ఉండే వ్యక్తులు తమ మానసిక స్థితిని అర్థం చేసుకోవ దం,అవసరమైన సమయంలో సహాయం తీసుకోవడం అత్యంత అవసరమన్నారు. సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదుఅని సమస్య గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గాని బంధువులకు తెలుపడం వల్ల అట్టి సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం అట్టి సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.పోలీస్ సిబ్బందికి శాఖపరమైన,వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టి కి తీసుకరావాలని ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి సమస్యవచ్చిన దానికి పరిష్కారం ఉంటుందని, సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. మీ భద్రత ,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి సిబ్బందికి మానసిక ఉపశమనం కలిగించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించి జిల్లా పోలీసులకు విలువేనా సూచనలు చేసిన రాష్ట్ర ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ , సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మానసిక ఒత్తిడిని జయించడానికి మరియు ఆత్మహత్యల నివారణ గురించి చేయవలసిన సలహాలు సూచనలను గురించి సూచించే బ్రోచర్ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు ,డిఎస్పి రఘు చంధర్ , రిజర్వ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు,ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ శ్రీధర్ రఫీక్ ఖాన్ మరియు  ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి...**

భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు.ఈ చట్టం లో నివాస స్థలాలు,  గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.ఎవరైనా మోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు.ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు.అంతకుముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండం

# సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి



**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఎన్‌టిపిసి) ఏప్రిల్ 24 :** రామగుండం ఎన్టిపిసి అధికారులు సేఫ్టీ ప్రమాణాలను పాటించాలని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామగుండంలోని అక్బర్ నగర్లో ఎన్టిపిసి బూడిద పైప్ లైన్ బుధవారం రాత్రి పగిలి ఇళ్ళలోకి బూడిద నీరు చేరిన ప్రదేశాన్ని వెదవ ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం పరి శీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వారికి వెం టనే పరిహారం ఇవ్వాలని అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఎన్టిపిసి పైప్లైన్ పగిలిం దని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద నీరు అనేది ఒక విషపూరిత మైంది అలాంటి విషయంలో ఎన్టిపిసి ఏజమాన్యం ఎందుకు జాగ్రత్త పాటించ లేదు అని ప్రశ్నించారు. ఈ బూడిద వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతా యని దీంతో ప్రజలు అనారోగ్యాలు పాలు అవుతారని అన్నారు. అలాగే ఎన్టిపిసి సంస్థకు ప్రజలు సహకరిస్తున్నారని అలాగే ప్రజల యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత పై ఉందని అన్నారు. రామగుండం ప్రజల రక్షణ కోసం ప్రత్యేక నిధులు వెంటనే కేటాయిం చాలని అన్నారు. దేశానికి వెలుగులను అందిస్తున్న ఎన్టిపిసి సంస్థ రామగుండం ప్రజలను చీకటిమయంలో నెట్టి వేయడం సరికాదని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో డాక్టర్ల శాంతియుత నిరసన ర్యాలీ




**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 24 :** బుధవారము రాత్రి మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి పాత బస్టాండ్ వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశ్మీర్లో హిందూ ప్రజలపై జరిగిన దాడికి నిరసనగా డాక్టర్లు కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శించారు.ఐఎంఏ అధ్యక్షుడు మాట్లాడుతూ... జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు.మతోన్మాదులు హిందూ వాదులుగా గుర్తించుకున్న తర్వాత పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతియుత వాతావరణం లో ప్రజలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నడిపిస్తుండడం నిదర్శనం అని అన్నారు. మోడీ విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ సమాచారం అందగానే హుటా హుటిన మన దేశం వచ్చి పర్యాటకుల కుటుంబాలకు సానుభూతి పలకడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ మృతిచెందిన కుటుంబాలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున సానుభూతి పలుకుతున్నామని అన్నారు.

# పహల్గాం ఘటనకు కన్నీటి నివాళులు

## -ఇబ్రహింపట్నం మండలం లో కొవ్వొత్తులతో ర్యాలీలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (24) :** పహల్గాం ఘటనకు కన్నీటి నివాళులు అర్పించారు. గురు వారం ఇబ్రహింపట్నం మండలలోని వేములకుర్తి, ఇబ్రహింపట్నం, ఎర్దండి, వర్షకోండ, గోదుర్ గ్రామలలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతు కుల,మత ప్రాంతం బేధం లేకుండా అన్నదమ్ముళ్ల కలిసి మెలుగు తున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకం. సామాన్యులను చుట్టుముట్టి ఆటావికంగా హత్య చేసి గెలిచామనుకోవడం అసమర్థుల చర్య అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోని ఉద్రేకం రగిల్చింది.జమ్ము కాశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని బైసరస్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని కండిస్తు గ్రామలలో ర్యాలిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలు యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు

## - ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం -ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఏప్రిల్ 24 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన వస్తుందా సందర్భంగా జాతీయ రహ దారు దిగ్బంధం చేయడంలో భాగంగా 2022 సం" ఆగస్టు 3 న కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద దిబ్బంధం చేశారు. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. A1గా మీసాల సాయిలు A 2గా నక్క సతీష్ A3 గా సురుగు శ్రీనివాస్ A 4గా బొల్లె అనిల్ A5 గా నలవాల వినోద్ A6 గా బెజ్జంకి శ్రీనివాస్ A 7గా దొనకొండ నరేష్ A8 గా కట్కూరి కరుణాకర్ పై కేసు నమోదు అయ్యాయి. గురువారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని న్యాయబద్ధమైన మా పోరాటాన్ని వంచి వేయడానికి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని తెలిపారు.వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ శ్రీనివాస్ జిల్లా సీనియర్ నాయకులు నక్క సతీష్, బోల్లి అనిల్ మీసాల సాయిలు,సీనియర్ న్యాయ వాదులు బిరుదులలక్ష్మణ్,బొల్లె రాజన్న ,కటుకూరు కరుణాకర్ పాల్గొన్నారు.

# దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించాలి

**చురకలు ప్రతినిది,మెట్ పల్లి,ఏప్రిల్ 24 :** జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటకుల పై ఉగ్రదాడి కి నిరసనగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులకు దూరంగా ఉన్నారు. న్యాయస్థానం ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకువాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్, క్యాసియర్ పడిగేల శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హఫీజ్, సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాసన్, బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్




రెడ్డి, పుప్పాల భానుమూర్తి, ఎలాల మధుసూదన్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్దన్, రాజేష్ శెట్టి, బర్ల సంతోష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, కోలా అశోక్, గజభీంకార్ వెంకటేష్, సామ అనిరుద్, చింతకుంట శంకర్, నీరటి రమణ, వంగ వేణు, కోటగిరి చైతన్య, బత్తుల నవీన్, మోరపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కేంద్రం సాయం అందించాలి

## -మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఏప్రిల్ 24 :** పహేల్ గామ్ లో ఉగ్రవాధులు జరిపిన దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి భరోసా కల్పించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శోభారాణి గురువారం ఉగ్రదాడి మృతులకు సంతాపం తెలియజేయడం తో పాటు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహేల్గంలోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది మృతి హిందువులు చెందడం, 20 మందికి తీవ్ర గాయాలు కావడం యావత్ భారత దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.టూరిజం స్థలం కాబట్టి టూరిస్టులు మినీ కాశ్మీర్ అందాలను చూడడానికి వచ్చిన వారిపై ఉగ్రవాధులు విచక్షణ రహితంగా ఒక్కసారిగా కాల్పులు జరుపడం దారుణమన్నారు.ఈ సంఘటనను ఖండిస్తున్నామని శోభారాణి తెలిపారు.

# ఉగ్రవాదుల దాడి మృతులకు సంతాపం

## -దాడిని ఖండించిన అధ్యక్షులు కిషన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 24 :** పహేల్ గామ్ లో ఉగ్రవాధులు జరిపిన దాడిలో మృతి చెందిన 28 కుటుంబాలకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ తదితరులు ప్రెస్ క్లబ్ పక్షాన సంతాపం ప్రకటించారు.గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పాకిస్థాన్ ఉగ్ర దాడి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపడంతో పాటు మృతులకు నివాలార్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహేల్గంలోని బైసారన్ లోయలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది మృతి హిందువులు చెందడం, 20 మందికి తీవ్ర గాయాలు కావడం యావత్ దేశాన్నే తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.మినీ కాశ్మీర్ అందాలను చూడడానికి వచ్చిన వారిపై పాకిస్థాన్ ఉగ్ర మూకలు విచక్షణ రహితంగా ఒక్కసారిగా కాల్పులు జరుపడం 28మందిని దారుణంగా చంపడం ఆతి కిరాతకమన్నారు.ఈ సంఘటనను జగిత్యాల ప్రెస్ క్లబ్ పక్షాన కిషన్ రెడ్డి,టీ. శ్రీనివాస్,రాజు, లింగారెడ్డి, రవీందర్ రావు,ఆర్. శ్రీనివాస్,రమేష్, కాంతరావు, రాజలింగం, మహేంద్రనాథ్,కిషన్ రావు, కాముని శ్రీనివాస్, సతీష్,తదితరులు ఖండిచారు.

# నిర్మల్ పరిశీలకులుగా అవేజ్



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి ఏప్రిల్ 24 :** నిర్మల్ జిల్లా కు రాష్ట్ర పరిశీలకులుగాలి నియమిస్తూ ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఎండి.అవేజ్ మాట్లాడుతూ పార్టీకి విద్యార్థి దశ నుండి చేసిన సేవలను గుర్తించి పార్టీ ఇచ్చిన గొప్ప బాధ్యతను స్వీకరిస్తూ జిల్లాలో అందర్నీ సమన్వయం చేసుకొని పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# రెండోసారి స్టేట్ ర్యాంక్

## -బైపిసిలో ప్రతిభ కనబరిచిన రష్ద ఆఫీఫా




**చురకలు ప్రతినిది,మెట్ పల్లి , ఏప్రిల్ 24 :** పట్టణానికి చెందిన రష్ద ఆఫీఫా పట్టణానికి చెందిన షైక్ సాజిద్ , ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో రెండోసారి స్టేట్ రాంక్ బై పి సి లో ఇంట్గవర్నమెంటల్ ఇస్ట్ యర్ 440/ 433 5వ స్టేట్ రాంక్ 2024 , ఇంట్గవర్నమెంటల్ సెకండ్ యర్ 1000/ 983 8వ స్టేట్ రాంక్ సాధించడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలేజి యాజమాన్యం మరియు పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

**-గ్రామ సభలో స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామాపూర్,ఫకిర్ కొండాపూర్, వేములకుర్తి, యామాపూర్, బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటికోండా పూర్, కేశాపూర్,కోజన్ కొత్తూర్, వర్షకోండ, డబ్బ,ఇబ్రహీంపట్నం, ఎర్రాపూర్, అమ్మకపెట్ గ్రామలలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యలయం లో పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో గ్రామలలోని పలు శాఖ అధికారుల తో సమావేశం నిర్వహించారు. అనతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ లో భాగంగా నేను స్వయంగా పరిశుభ్రత పట్ల శ్రద్ధగా ఉంటానని దాని కోసం సమయం కేటాయిస్తాను, ప్రతిఒక్కరూ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి బహిరంగ మలవిసర్జన చేయకుండా అవగాహన కల్పిస్తాను, నిర్మించుకున్న మరుగుదొడ్లను వాడుకునేలా ప్రచారం చేస్తాను.చెత్త చెదారాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించు కునేలా ప్రజల ప్రవర్తనలో మార్పు తెస్తానని ప్రచారం చేస్తాను.నీటిని పొదుపుగా వినియోగిస్తానని-వృధా నీటిని, వర్షపు నీటిని ఇంకుడు గుంతలకు మళ్ళించి భూగర్భ జలనిధిని పెంచేలా ప్రతి ఒక్కరికి చైతన్యం కలుగ జేస్తాను.విజ్ఞత పాటిస్తూ ప్రజలలో చైతన్యం తెస్తూ, స్వచ్ఛ భారత్ మిషన్ గురించి ప్రచారం చేస్తాను.పరిశుభ్రత వైపుకు నేను వేసే ఒక అడుగు భారత దేశాన్ని పూర్తిగా స్వచ్ఛంగా తయారు చేయడంలో తోడ్పడుతుందని నా విశ్వాసం అని ప్రతిజ్ఞ చేస్తున్నాను.జై స్వచ్ఛ భారత్ అని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,పలు గ్రామల నాయకులు, వివిధ శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పరిశుభ్రత - పారిశుధ్యం పాటిద్దాం

**-ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మించి భూగర్భ జలాలను పెంచుదాం**

**-బుగ్గారం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన స్పెషల్ ఆఫీసర్ జి.సునిత**



**చురకలు విలేఖరి,బుగ్గారం, ఏప్రిల్, 24 :** బుగ్గారం గ్రామంలో పరిశుభ్రత - పారిశుధ్యం పాటిద్దామని, ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించి భూగర్భ జలాలను పెంచుదామని స్పెషల్ ఆఫీసర్ జి. సునీత గురువారం బుగ్గారం గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆమె అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభకు హాజరైన ప్రజలతో, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సమైక్య గ్రూప్ లతో కలిసి ముందుగా పరిశుభ్రత - పారిశుధ్యం, నీటి పొదుపు, ఇంకుడు గుంతల ఆవశ్యకత, మరుగు దొడ్ల నిర్మాణం తదితర ముఖ్య అంశాలతో కూడిన విషయాలను ప్రజల నోటితో అనిపిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ సభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లతో కూడా ప్రత్యేకంగా చర్చలు జరిపారు.గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామం లోని వీధి లైట్లు, మురికి కాలువలను, రోడ్ల ను ఆమె ప్రత్యేకంగా తిరిగి పరిశీలించారు. గ్రామ కార్యదర్శి అక్బర్ నేతృత్వంలో గ్రామ ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది స్పెషల్ ఆఫీసర్ జి. సునిత కు ఘన స్వాగతం పలికారు. అంజీర మొక్కను బహుమతి గా ఆమెకు అందజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ గ్రామ సభలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటి కో కన్వీనర్ పెద్దనవేణి రాగన్న, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్, విడిసి సభ్యులు సుంకం గంగారెడ్డి, శ్రీ పేరంబూదూరి సురేందర్ స్వామి, చింతపండు మల్లయ్య, అంగన్ వాడీ టీచర్లు, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మహిళా సమైక్య గ్రూప్ లీడర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం జి.పి.లో దొంగ నిర్మాణ అనుమతులు

**-ఆన్ లైన్ లో కనిపించని ఇండ్ల వివరాలు**

**-వసూలైన ఇంటి పన్నులూ మాయం**

**-దొంగ రశీదులతో ఇంటి పన్నుల వసూళ్లు**

**-ట్రెజరీ లో జమ కాలేదని ఆరోపణ**

**-గత పంచాయతీ కార్యదర్శి నరేందర్ విచ్చల విడి దోపిడి**

**-గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ కు పిర్యాదు**



**చురకలు విలేఖరి,బుగ్గారం, ఏప్రిల్, 24 :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గత పంచాయతీ కార్యదర్శి నరేందర్ హయాంలో ఇండ్ల నిర్మాణానికి దొంగ అనుమతి పత్రాలు జారీ అయ్యాయని ఆరోపిస్తూ తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి గురువారం స్పెషల్ ఆఫీసర్ జి. సునిత కు పిర్యాదు చేశారు. బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ జి. సునిత అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ కు చుక్క గంగారెడ్డి ప్రత్యేకంగా పిర్యాదు చేస్తూ గత పంచాయతీ కార్యదర్శి నరేందర్ విచ్చల విడిగా దోచుకున్నారని ఆరోపించారు.భారీగా అవినీతికి పాల్పడి సుమారు 30 ఇండ్ల కు దొంగ అనుమతి పత్రాలు జారీ చేశారని అన్నారు. ఆ ఇండ్ల వివరాలు నేడు ఆన్ లైన్ లో కనబడటం లేదన్నారు. అదే ఇండ్ల పై ప్రతి ఏటా వసూలు చేసిన ఇంటి పన్నులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయ రికార్డులలో నమోదు కాలేదన్నారు. అట్టి రశీదుల సొమ్ము కూడా ట్రెజరీ ద్వారా బ్యాంక్ ఖాతాలో కూడా జమ కాలేదని చుక్క గంగారెడ్డి సూచించారు. స్థానిక మండల పంచాయతీ అధికారి దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా, గత పంచాయతీ కార్యదర్శి నరేందర్ లు ఇద్దరూ కుమ్మక్కై ఈ అక్రమాలు చేసి ఉంటారని పలు అనుమానాలు వ్యక్తం చేసారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో తగు విచారణ జరిపి గత పంచాయతీ కార్యదర్శి నరేందర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ కు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే బాధిత ఇంటి యజమానులకు కూడా సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు.

## పంట నష్టం పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బ,బర్దిపూర్ గ్రామలలో ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారులు గురువారం పంటలను పరిశీలించారు. ఈసందర్బంగా నాలుగు రోజుల క్రితం విచిన వడగండ్ల వర్షం కు నష్టపోయిన వరి,నువ్వు, మామిడి, సజ్జ తదితర పంటల ను క్షేత్రస్థాయిలో కి వెళ్ళి పంటల వివరాలు నమోదు చెసుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల సహాయం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 24 :** పట్టణంలో మరీ కుమార్ అనే వ్యక్తి గత మూడు రోజుల క్రితం మరణించాడు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు ఆపన్న హస్తం కొరకు ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మంచిర్యాల పట్టణానికి చెందిన శ్రీ రామోజీ నైనిక జన్మదిన సందర్భంగా మృతి చెందిన కుమార్ కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను, అమ్మ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ అందించారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 24 :** జమ్మూ కాశ్మీర్లో పర్యాటకుల పై ఉగ్రదాడికి నిరసనగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. న్యాయస్థానం ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రాందాస్, క్యాసియర్ పడిగేల శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హఫీజ్, సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, వద్దేపల్లి శ్రీనివాసన్, బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి, ఎలాల మధుసూదన్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, రాజేష్ శెట్టి, బర్ల సంతోష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, గురిజెల గోపి, కోలా అశోక్, గజభీంకార్ వెంకటేష్, సామ అనిరుధ్, చింతకుంట శంకర్, నీరటి రమణ, వంగ వేణు, కోటగిరి చైతన్య, బత్తుల నవీన్, మోరపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాంలో ఉగ్ర వాదుల దాడి బాధాకరం

**-ఉగ్రవాద చర్యనుతీవ్రంగా ఖండిస్తున్నాం**
**-కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సాహెబ్**
**-జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 24 :** కాశ్మీర్ లోని పహల్గాం లో భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి బాధాకరమని ,ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ సాహెబ్ పాషా,జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులుమర్రి శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. విలేకరులసమావేశం నిర్వహించిన వారు మాట్లాడుతూ కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థల హెచ్చరికలు వున్నా కేంద్ర ప్రభుత్వం అలర్ట్ కాక పోవడం మూలంగా ఈ దాడి జరిగినట్లు గా భావిస్తున్నామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీవ్రవాదాన్ని అంతమొం దించడంలో రాజకీయాల కతీతంగా కృషి చేస్తుందని తెలిపారు.ఉగ్ర వాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ఐదు కోట్ల రూపాయలు, గాయపడిన వారికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని వారు.డిమాండ్ చేశారు. దేశంలో అన్నదమ్ముల వలె కుల మతాలకు అతీతంగా కలిసివుంటున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇలాంటి సంఘటనలు దారితీస్తాయి అన్నారు.ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, తీవ్రవాదాన్ని రూపుమాపడానికి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మర్రి వెంకట్ రెడ్డి ,శేక్ మహేబూబ్,నాయకులు ముద్ర కోలా సాయిప్రేమ్,బండి పర్శరాములు, అందె బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకే షీ టీంలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 24 :** మహిళల రక్షణకే షీ టీంలు పనిచేస్తున్నాయని ఎస్సై లావణ్య అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య ఆధ్వర్యంలో పాలకుర్తి లోని వంద రోజుల పని చేసే మహిళలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, మరియు సీనియర్ మెట్ కనుకయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 24 :** కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదులు అమాయక హిందూ పర్యాటకుల పై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 27 మందిని కాల్చి చంపడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి పేట మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గమ్ కు విహార యాత్రలకు వెల్లిన భారతీయులను విచక్షణ రహితంగా మతం ఆధారితంగా చంపడం దురదృష్టకరం అని విచారణ వ్యక్తం చేశారు. పాకిస్తాన్ మరొకసారి తన నిజస్వరూపాన్ని బయట పెట్టు కుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన పరిస్థితిని గుర్తు చేస్తూ ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, ఉగ్రవాదానికి పాకిస్తాన్ మళ్ళీ తెరలేపింది అని అన్నారు .భారత ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఇలాంటి ఉగ్రవాద చర్యలను తిప్పి కొడుతుందని, పాకిస్తాన్ కు సరైన రీతిలో సమాధానం చెప్పి భారత ప్రజలకు ప్రభుత్వం భద్రత కల్పిస్తుందనినమ్మకం కలిగి స్తుందని అన్నారు. ఇలాంటి పిరికి పంద చర్యలకు పాల్పడితే భారత దేశ ప్రజలు, ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. బీజేపీ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్,సీనియర్ నాయకులు బుగ్గారెడ్డి ,చందుపట్ల లక్ష్మారెడ్డి ,ప్రదీప్ రెడ్డి ,గణేష్, రామచంద్ర రెడ్డి, నంది నరేష్, రాజీ రెడ్డి, బొమ్మడి స్వామి ,కృష్ణ హరి, ఆంజనేయులు, యాదగిరి, రవీం దర్ నాయక్,కిరణ్,వంగల రాజు, మిర్యాల్కర్ రవి, మానుక కుమార్, బోనాల సాయికుమార్,బోల్గం శ్రీను ,రంజిత్ కుమార్ ,జితేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 24 :** నూతన వధూవరులను ఆశీర్వదించి10,000/-వేల రూపాయల ఆర్థిక సహాయం పాలకుర్తి మండలం భామల నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్ అందజేశారు.గురువారం భామ్లా నాయక్ తండాలో నిరుపేదలైన టువంటి బానోతు వీరు లక్ష్మి రెండవ కుమార్తె శిరీష అరుణ్ కుమార్‌ల వివాహ వేడుకలో పాల్గొని వారినీ ఆశీర్వదించి పేద కుటుంబం అయినం దున తనవంతుసహాయంగా 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ రాజు నాయక్ అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ దంపతులు లక్ష్మి రాజునాయక్ , మరియు మూడ్ రమేష్,సామ్యూల్, రాజేష్, రాజేందర్, రవి, సామ్యూల్, గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాబ్ మేళాలో 16 మంది ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 24 :** కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ జూనియర్ కళ శాల లో ఎం ఎస్ ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా లో 16మంది విద్యార్థులు ఉద్యోగాని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ తెలిపారు. ఇందులో కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు 6 రౌండ్లలో పలు అంశాలపై పరిజ్ఞానాన్ని పరీక్షించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉద్యోగానికి ఎంపిక చేశారు. ఎంపికపై వారికి నెలకు రూ.15వేల వేతనం తో పాటు వసతి (టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసెస్)లో డిగ్రీ చదివే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ తెలిపారు. విద్యార్థులు లెర్నింగ్ అండ్ ఎర్నింగ్ పద్ధతిలో చదువుతూ తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలువాలని జాబ్ మేళా నిర్వహించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ కళాశాల నుంచి ప్రముఖ ఫార్మా కంపెనీ లో ఉద్యోగాలు సాధించడం విశేషమని చెప్పారు. గుండారం కళాశాలలో ప్రవేశాలు తీసుకున్న విద్యార్థులకు ఉత్తమ భోధనతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కంపెనీ ప్రతినిధి సుబ్రహ్మణ్యం తో కలిసి విద్యార్థులకు ఉద్యోగ ఆఫర్ లెటర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాలిగం రమేష్, తిక్క రమేష్, సంజీవ్, బాబురావు, వంశీ రూప, వసిమా, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా భక్తుల భూత దయ

**-కోతులకు ఆహారం ,నీళ్ళు అందించి భక్తిని చాటుకున్న వైనం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 24 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామాలకు చెందిన సత్యసాయి ఆలయ భక్తులు భగవాన్ సత్యసాయి ఆరాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దమ్మ అడవుల లో ఉన్న కోతులకు అరటిపండ్లు,నీళ్ళు అందించి వారి భూత దయను చాటుకున్నారు.వేసవి కాలంలో నీటి సౌకర్యం లేకుండా,ఆహారం అందకుండా అల్లాడుతున్న కోతులకు ఆహారం ,నీళ్ళని సమకూర్చి కోతలపై వున్న భక్తిని సత్యసాయి భక్తులు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కూరరవి,సబ్యులు కొండ రమేష్,బాబు, బిక్షపతి, శ్రీనివాస్, దేవేందర్, హర్షవర్ధన్,దేవేంద్ర,స్పందన, విజయ,స్వరూప,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవాల సభకు తరలిరావాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (24) :** వరంగల్ లో 27 వ తేదీ అదివారం జరిగే 25 వసంతాల భారత రాష్ట్ర సమితి రజతోత్సవాల సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని అన్ని కుల సంఘాల పెద్ద మనషులుని కలిసి గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆహ్వాన పత్రికలు బిఆర్ఎస్ పార్టీ మండలకు అందించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నెమురి సత్యనారాయణ,మాజీ కో ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గూడ రాంరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రెబ్బటి రాజేందర్,నాయకులు,గణవేని అశోక్, ఎలిసే చిన్నారాజు,సహకారసంఘం వైస్ చైర్మన్ జిల్లాల పవన్,గడసంద రమేష్,కల్లెడ శేఖర్ కార్యకర్తలు తదిరులు పాల్గోన్నారు.

# దేశానికి స్వతంత్రం తెచ్చింది గాంధీ బాపు

**-రాజ్యాంగాన్ని రాసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 24 :** పోరాటాలు చేసి భారత దేశానికి స్వతంత్రం తెచ్చింది గాంధీ బాపు అయితే రాజ్యాంగాన్ని రాసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, కదిరే శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం దుమాల అక్కపల్లి బుగ్గ రాజేశ్వర్ తండా గ్రామపంచాయతీలలో ఏఐసీసీ పీసీసీ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గురువారం జై బాపు,,,,,జై భీమ్,,,, జై సంవిధాన్,,,,, కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దుమాల, అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర్ తండా గ్రామ పంచాయతీలలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర పోరాటాల ఫలితంగా అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఫలాలు అనుభవిస్తున్నామన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మార్చాలనే కుట్రలు చేస్తుందని దాన్ని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పాద యాత్రల కార్యక్రమం చేపట్టి స్వతంత్ర పోరాటాల గురించి రాజ్యాంగం గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.తెలంగాణ గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని మరోవైపు అభివృద్ధి వైపు దృష్టి సారించిందన్నారు.పేద ప్రజలు కూడా సన్నబియ్యం అన్నం తినాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ షాపుల్లో అందజేయడం జరుగు తుందన్నారు.అదేవిధంగా రైతులను సన్నవడ్లు పండించడానికి ప్రోత్సహించడానికి క్వింటాల్కు 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రభుత్వమే రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు డైరెక్టర్లులు మెండే శ్రీనివాస్ యాదవ్ .శెట్టి బాలయ్య, గణపతి నాయక్,గంట బుచ్చా గౌడ్, అంతెర్పుల గోపాల్,మందాటి దేవేందర్, గుర్రపు రాములు,చందుపందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, షకీల్,అనివేని రవి,దుమాల గ్రామ శాఖ అధ్యక్షులు అందేసతీష్‌సుద్దాల బాలయ్య, ఉల్లి అంజయ్య,ఎల్లం,పొన్నం బాలకిషన్ ,బాలా గౌడ్, మొగుళ్ళ మధు యాదవ్, మనోజ్ మల్యాల రమేష్,బాబు,జంకె జనార్దన్, లచ్చిరెడ్డి, మెహన్ , సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రమూకలను అంతం చేయాల్సిందే

**-ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదు**

**-ఈ..ఉగ్రదాడి యావత్తు భారత జాతిపై జరిగింది అమరుల కుటుంబాలకు సానుభూతి, గాయపడ్డ వాళ్లు త్వరగా కొలుకోవాలి పహేల్గాం ఉగ్రదాడిని ఖండించిన ఎంఐఎం జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 23 :** ఉగ్రవాదులకు, ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదని ఉగ్రముకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతం చేసి వారికి దిటైనా జవాబు ఇవ్వాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, నగర పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, భారత ప్రభుత్వానికి, గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పహిల్గంలో దేశ, విదేశీ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడి హిందువులపైనో లేక ముస్లిములపైనో జరిగిన దాడి కాదని, యావత్తు భారత జాతిపై జరిగిన దాడి జరిగిందన్నారు.నిజానికి ఏమతానికి చెందిన వ్యక్తులు ఉగ్రవాదానికి పాల్పడినా వారిలో ఉగ్రవాదం చెయ్యటానికి పురిగొల్పేది వారి మతం కాదు, వారిలో ఉరకలేసే ఉన్మాద భావజాలం మాత్రమేనన్నారు. ఎందుకంటే ప్రతీ మతంలోనూ మహాత్ములు, మహనీయులు, మంచివారు కూడా ఉంటారన్నారు. అందుకే ఏమతమూ ఉగ్రవాదాన్ని ప్రేరేపించదని, ఉగ్రవాదులు మతాన్ని బట్టి ఉగ్రవాదం చెయ్యరని... వారిలో ఉండే ఉన్మాద, రాక్షస, ఛాందస భావజాలాలే వారితో ఉగ్రవాదం చేసేలా ప్రేరేపిస్తాయన్నారు. కనుక ఉగ్రవాదులను ఉగ్రవాదులుగానే చూడాలి తప్ప వారికి మతాన్ని అంటగట్టకూడదన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద ఘటనను హిందూ, ముస్లిములని తేడాలేకుండా యావత్తు భారత జాతి ఖండించాల్సిందేనన్నారు.ఒక మూరు?ణ్ణి బట్టి మొత్తం జాతిని విమర్శించే వాళ్లు కాస్త ఆలోచించాలన్నారు. ఇకనైనా ఈ ఉగ్రవాద భూతాన్ని పూర్తిగా అంతం చేసేలా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన అమరులకు నివాళు లర్పిస్తున్నామని, మృత వీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడిలో గాయపడ్డ వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో అంతమొందించాలి

**-ఉగ్రవాదులకు మతం, కులం, మానవత్వం ఉండదు**

**-అమాయక భారతీయులను చంపడం హేయమైన చర్య**

**-పహేల్గాం ఉగ్ర దాడిని ఖండించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఏప్రిల్ 23 :** జమ్మూ, కాశ్మీర్లోని పహేల్గంలో, దేశ, విదేశీ పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని, జమియతుల్ ఉలేమా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు, మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఒక ప్రకటనలో గురువారం అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహేల్గంలో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదన్నారు. వారిలోని ఉన్మాదమే ఉగ్రవాదానికి మూలమై అమాయకుల ప్రాణాలు తీస్తుందన్నారు. దేశంలో ఎలాంటి ఉగ్రవాదాన్నైనా కూకటి వేళ్లతో అంతమొందించాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇది యావత్తు భారత జాతి పై జరిగిన దాడిగా అభివర్ణించారు. అమాయక భారతీయులను, విదేశీ పర్యాటకులను చంపడం ఉగ్రవాదులకు అలవాటైపోయిందని, ఇలాంటి హేయమైన చర్యలను దేశ ప్రజలు ఎప్పటికీ సమర్థించబోరని చెప్పారు.

## కమాన్‌పూర్‌లో పంచాయతీరాజ్ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 24 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాల లలిత ఎంపీ ఓ భాస్కర్ లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. 1992లో భారత రాజ్యాంగం 73 వ చట్ట సవరణ జరిగింది. ఈ సందర్భంగా 1993 ఏప్రిల్ 24న పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడింది అని ఎంపీడీవో లలిత ఎంపీ ఓ భాస్కర్ తెలిపారు. అలాగే అప్పటి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఏప్రిల్ 24 2010లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారు. కావున ఆదినాన్ని పంచాయతీరాజ్ దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వంశీ ఏపిఓ లావణ్య, కార్యదర్శులు నాగారం కార్యదర్శి రామ్మోహన్, కమాన్ పూర్ కార్యదర్శి రాజ్ కుమార్, మరియు ప్రవళిక, జంజర్ల అమల, ముల్మూరి తిరుపతి, తోపాటు ఇరువురాల శంకర్ మల్యాల కుమార్ రాజయ్య మిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి-3 ఏరియాలో పర్యటించిన కార్పోరేట్ స్టోర్స్ జి.యం.




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 24 :** సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా గురువారం రామగుండం-3 ఏరియాలోని ఓసిపి -1, ఓసిపి-2 ఉపరితల గనులను సందర్శించారు. రామగుండం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకట రమణ, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం వారు సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియవిధానం, మెటీరియల్ అప్ కీపింగ్ సంబధించిన విషయాలపై చర్చించారు. అనంతరం పిట్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంట్రీ తగించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, డిజిఎం సిహెచ్ కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు కృషి




**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 24 :** జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమాల్లో భాగంగా మెట్ పల్లి మండల బండలింగాపూర్, రాజేశ్వర్రావుపేట్ గ్రామాల్లో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులతో కలిసి రాజ్యాంగ సంరక్షణ పాదయాత్ర చేపట్టారు.ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ ఏనుగు రామానుజన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు గంగ స్వామి,గుడూరు తిరుపతి, భూమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు జంగిట్ రాజేందర్ ,యూత్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహులు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**-మృతురాలు బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని**
**-వరకట్నం వేధింపులే కారణమంటున్న మృతురాలి కుటుంబీకులు**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 :** జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన ప్రసన్న లక్ష్మి అనే వివాహిత ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి రెండు సంవత్సరాల క్రితం వెల్గటూర్ మండలం రాంనూర్ కు చెందిన తిరుపతితో వివాహం జరిగింది. భార్య భర్తలు ఇద్దరు బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కాగా వీరికి ఒక సంవత్సరం కుమారుడు ఉన్నాడు. అయితే కొద్దిరోజులుగా వరకట్నం కోసం అత్తింటి వారు వేదింపులకు పాల్పడుతుండటంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు .సారీ మామ్, డాడ్ నా కొడుకు జాగ్రత్త.. అత్తామామలకు మాత్రం ఇవ్వకండంటూ అద్దంపై రాసిన మృతురాలు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనుమానంతో... ప్రసన్న లక్ష్మి, తిరుపతిలు మొదట ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నప్పటికీ బాబు పుట్టిన తరువాత అనుమానం ముసుగులో కట్నం కోసం వేధింపులకు గురి చేయడం మొదలు పెట్టారు. వీరి వివాహ సమయంలో ప్రసన్నలక్ష్మి తండ్రి రూ. 55 లక్షల కట్నం ఇస్తానని ఒప్పుకుని రూ. 10 లక్షలు మాత్రమే ఇచ్చాడని, మిగతా డబ్బు భూమి విక్రయించిన తరువాత ఇస్తానని చెప్పి ఇవ్వలేదని ప్రసన్న లక్ష్మిని వేధింపులకు గురి చేసేవారు. కట్నం తాలుకు మిగతా డబ్బులు తీసుకురావల్సిందేనని తరుచూ ఆమెను మానసికంగా హింసించేవారు. మెట్టినింటి వారి వేధింపులు భరిస్తూనే ప్రసన్న లక్ష్మి కొంతకాలం కాపురాన్ని నెట్టుకుంటూ వచ్చింది. ఐదు రోజుల క్రితం బెంగుళూరు నుండి మెట్టినింటికి చేరుకున్న తరువాత కూడా కట్నం విషయంలో అత్తింటి వారు మానసికంగా వేధించారు. ప్రసన్న లక్ష్మి తండ్రి బుధవారం రాంనూరుకు వెల్లి కూతురును వెంటబెట్టుకుని జగిత్యాలకు చేరుకున్నాడు. ఇంటికి చేరుకున్న తరువాత ప్రసన్న లక్ష్మి ఇంట్లోని అద్దంపై 'అమ్మా, నాన్న నాకు బ్రతకాలని లేదు.. నా కొడుకు జాగ్రత్త, ప్లీజ్ వాళ్లకు మాత్రం ఇవ్వకండి అని అద్దంపై రాసి ఫ్యానుకు ఉరి వేసుకుని మరణించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ మీడియాకు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పనీతిరు మరువలేనిది



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 24 :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సకలజనులతో పాటు జర్నలిస్టులు చేసిన కృషి పనితీరును రాష్ట్రం ఎప్పటికి మరవరానిదని, రాష్ట్ర ఏర్పాటులో వారి పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ అన్నారు.గురువారం మెట్ పల్లి పట్టణంలోని ఆర్.బి సమావేశ మందిరంలో బీఆర్ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా మీడియా ప్రతినిధులు స్థానిక రిపోర్టర్లు తమతో వెన్నుదన్నుగా ఉండి ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలవడంలో తమదైన పాత్ర పోషించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని ఎప్పటికీ వారి సేవలను మరువమని ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పాటు సకలజనుల సమ్మెలో రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియాలో పనిచేసే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఉద్యమాన్ని ప్రతినిత్యం ప్రజలకు కళ్ళ కట్టినట్టుగా చూపించి తమదైన భూమికను పోషించాలని వ్యాఖ్యానించారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మీడియా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఉపయోగపడే వార్తలను సేకరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించిన వారు అవుతారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వ్యాఖ్యానించారు.అనంతరం వరంగల్ లో 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, మెట్ పల్లి పట్టణ, మెట్ పల్లి మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.


# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-గంభీరావుపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 24 :** పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పరిష్కారం అవుతాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని వెల్లడించారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు.భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 24 :** మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొమ్ములపెల్లి హరిని ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష రాష్ట్రీయ ఆవిష్కరణ అభియాన్ ఆద్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి మాథమెటిక్స్ మరియు సైన్స్ క్విజ్ పోటీలలో జిల్లా ప్రథమ స్థానంలో నిల్వగా గురువారం గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యార్థిని హరిణికి గ్రామ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆద్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈర్నపల్లి ప్రశాంత్, కొమ్ములపెల్లి జలంధర్ – కవిత, నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు తిరుపతి,జవిడి రవి,అన్నారపు మనోహర్,మార్గం బ్రహ్మానందం,గడ్డం భూమేష్,నక్క శ్రీను,యెల్ల లక్ష్మీ నారాయణ,నక్క కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 24 :** మెట్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి షాధి ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు మండలానికి సంబంధించిన రూ. 9,010,440 విలువగల 90 కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 24 :** జగిత్యాల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతిని గురువారం కోర్ట్ ప్రాంగణంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జడ్జి రత్నపద్మావతికి ఎస్పీ అశోక్‌కుమార్ పూలమొక్క అందజేశారు.

## బాధిత కుటుంబానికి 5వేల ఆర్థిక సాయం

**-మాజీ ఎంపీపీ పావని వెంకటేష్**



**చురకలు విలేఖరి ఇల్లందకుంట ఏప్రిల్ 24 :** ఇల్లందకుంట మండల పరిధిలోని వంతడుపుల గ్రామంలో కనవేన కోమల అనారోగ్యంతో ఇటీవల మరణించడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ లు మేకల పాపిరెడ్డి ,పలకల కృష్ణా రెడ్డి, సప్పి మొగిలి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి కొమురయ్య గౌడ్ మంద శివశంకర్ కనవేనా వీరుపక్షా శ్రీనివాస్ హరీష్ కరణ్ రాజకుమార్ అరుణ్ అంకుస్‌కుమార్ ఉన్నారు.

